ప్రతి కాలనీలో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం

దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 18: ప్రతి కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, వంటి వసతులు కల్పిస్తామని చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు నర్సయ్య కాలనీలో రూ. 7 లక్షల, 14వ వార్డు ఎంఎల్ఆర్ కాలనీలో రూ.18 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం ప్రణీత ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వసుపతి రమేష్‌గౌడ్, వివిధ కాలనీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

కుక్కలకు రెబీస్ టీకాలు వేయించాలి

నాగారంలో కుక్కలకు రెబీస్ టీకాలు వేయిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 18: పెంపుడు, వీధి కుక్కలకు తప్పనిసరిగా రెబీస్ టీకాలు వేయించాలని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అధికారులకు సూచించారు. నాగారం మున్సిపాలిటీలో రెబీస్ ఫ్రీ తెలంగాణ బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్, మిషన్ రెబీస్ సామూహిక రెబీస్ టీకా శిబిరాన్ని బుధవారం చైర్మన్ ప్రారంభించి కుక్కలకు రెబీస్ టీకాలను వేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజేందర్‌కుమార్, కౌన్సిలర్లు హరిబాబు, శ్రీనివాస్‌గౌడ్,అధికారులు రాంరెడ్డి, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

శామీర్‌పేట్‌లో కూరగాయలు, పండ్ల కలెక్షన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ మధుకర్ రెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 18: రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించినప్పుడే దేశం అన్ని రంగాల్లో పురోగతి చెందుతుందని శామీర్‌పేట్ పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి అన్నారు. శామీర్‌పేట్ పీఏసీఎస్ సొసైటీలో రోస్లిక్ ఆసియా ప్రతినిధి, ఫార్మర్లైస్ వన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూరగాయలు, పండ్ల కలెక్షన్ సెంటర్‌ను బుధవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌సీఏబీ చైర్మన్ రవీందర్ రావు, డీసీసీబీ చైర్మన్ సత్తయ్య, నాబార్డు సీజీఎం సుశీల,ప్రపంచ బేయర్ సంస్థ ప్రతినిధి బేర్ని విలియమ్స్‌పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు



ఉద్దమర్రిలో వైకుంఠధామంలో బోరు వేయిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 18: మూడుచింతపల్లి మండల సిటైన్ డెవలప్‌మెంట్ కింద ప్రతి గ్రామానికి రూ. 10 లక్షల నిధులు కేటాయించారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మలపల్లి నర్సింహులు అన్నారు. బుధవారం ఉద్దమర్రి గ్రామంలోని వైకుంఠధామంలో బుధవారం బోర్ వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ కృషితో మండలానికి కోటి రూపాయలు కోటాయించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వెంకటేష్, విష్ణుగౌడ్,బాల్‌నర్సింహా, గ్రామ అధ్యక్షులు తుంకి వెంకటేష్, నాయకులు ప్రవీణ్, రాంరెడ్డి, లక్ష్మయ్య, నగేష్, రమేష్, ప్రభాకర్‌రెడ్డి, అగయ్య, పోచయ్య,పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

శామీర్‌పేట్‌లో కరపత్రాలు విడుదల చేస్తున్న మున్సిపల్ కార్మికులు

మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 18: అసంఘటిత రంగకార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 30న నగరంలో ఇందిరాపార్కు వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయలని శామీర్‌పేట్‌లో బుధవారం కార్మికులు కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరణ

బోడుప్పల్:మాతానిమిషాంభికా దేవి ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్టోబర్ 3నుంచి 12వరకు నిర్వహించబోయే దేవీశరన్నవరాత్రుల గోడపత్రికను బుధవారం ఆవిష్కరిస్తున్న ఆలయ ట్రస్ట్ నిర్వాహకులు.

స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన

దుండిగల్, సెప్టెంబర్ 18: 'స్వచ్ఛత హీ సేవా–2024' కార్యక్రమాన్ని పురస్కరించుకుని బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులకు అధికారులు స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణరావు ఆయా స్కూళ్లకు చెందిన విద్యార్థులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించి, స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయం సమావేశ మందిరంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ ఎస్.సునంద, టౌన్‌ప్లానింగ్ అధికారి సంజన, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ పి.సాత్విక్, శానిటరీ ఇన్‌స్పెక్టర్స్ రామచందర్, పాల్గొన్నారు.

రైల్వే విస్తరణ పనులు చేపడతాం

సమావేశంలోమాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్,పక్కన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, సెప్టెంబర్ 18: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో రైల్వే విస్తరణ పనులు చేపడతామని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. బుధవారం మల్కాజిగిరి సర్కిల్‌లోని రూ.2.23కోట్లతో సఫిల్‌గూడ రైల్వే స్టేషన్‌ను విస్తరణ పనులను ఎంపీ ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దంగా విస్తరణకు నోచుకోని నేరేడ్‌మెట్ ఆర్‌యూబీ, బొల్లారంతో పాటు పెండింగ్‌లోఉన్న అన్ని ఆర్‌యూబీలను కేంద్ర ప్రభుత్వంచే మంజూరు చేయిస్తామని అన్నారు. కేంద్రం, రాష్ట్రం అంటూ నిధుల మంజూరులో జాప్యం జరుగుతుందని, పన్నుల రూపంలో చెల్లించిన డబ్బుంత ప్రజలదని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, రైల్వే డీఆర్ఎం విష్ణుయ్, కార్పొరేటర్లు శ్రవణ్, క్యానం రాజ్యలక్ష్మి, సునీత రాము యాదవ్, సునీతశేఖర్‌యాదవ్ పాల్గొన్నారు.

తెలంగాణ ఆల్ బ్రాహ్మిణ్ అసోసియేషన్‌ను బలోపేతం చేస్తాం

రామంతాపూర్,సెప్టెంబర్ 18: తెలంగాణ ఆల్ బ్రాహ్మిణ్ అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేస్తామని తెలంగాణ ఆల్ బ్రాహ్మణ అసోసియేషన్‌ను అధ్యక్షులు ధోర్నాల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి గంగు నర్సింహమూర్తి శర్మ ,రాష్ట్ర అర్చక సమాఖ్య ప్రతినిధి బి. రామశర్మ ఇదం బ్రాహ్మం అధ్యక్షులు అడ్వకేట్ ఒగిరాల రమేశ్‌లు తెలిపారు. బుధవారం రామంతాపూర్ శ్రీనివాసపురంలో సమావేశమై పలు అంశాలను చర్చించారు. రాష్ట్రంలో సంఘాన్ని బలోపేతం చేయడం తో పాటు, పలు సంక్షేమ కార్యక్రమాలు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. సామూహిక కార్తిక వనసమారాధన కార్యక్రమాన్ని నవంబర్ 3న నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించనున్నట్లు తెలిపారు. సంఘం ఆధ్వర్యంలోపలు ధార్మిక కార్యక్రమాలు చేస్తామన్నారు. బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి సంఘం ఎల్లవేళల కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కోర్డినేటర్ పోతరాజు కృష్ణారావుతో పాటు పలువురు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఆల్ బ్రాహ్మిణ్ అసోసియేషన్ ప్రతినిధులు.

హెచ్‌సీఏలో అవకతవకలపై విచారణ చేపట్టాలి

హెచ్‌సీఏ అధికారులతో మాట్లాడుతున్న భువనగిరి ఎంపీ చామల

ఉప్పల్, సెప్టెంబర్ 18 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌లో జరుగుతున్న అవకతవకలపై విచారణ చేపట్టాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఉప్పల్‌లోని క్రికెట్ స్టేడియంలో హెచ్‌సీఏ అధికారులతో బుధవారం చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అండర్–19 ఎంపికలో అవకతవకలు జరిగినట్లు తన దృష్టికి వచ్చాయని చెప్పారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు అన్యాయం జరుగకుండా చూడాలన్నారు. ప్రతిభ కలిగిన వారికి న్యాయం చేసేలా, సీఎం దృష్టికి సమస్యలు తీసుకువెళ్తామన్నారు. సమస్యలపై హెచ్‌సీఏ సెక్రటరీ దేవరాజ్‌తో చర్చించామని, గత రెండు సంవత్సరాలుగా క్రీడాకారుల ప్రతిభకు సంబంధించిన వివరాలు కోరామన్నారు. హెచ్‌సీఏ కమిటీని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

కాప్రా: డివిజన్ పరిధి గాంధీనగర్‌లో జైహనుమాన్ యూత్ అసోసియేషన్, జైశ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాలమ్మ, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎన్.మహేష్, భిక్షపతి,యూత్ అసోసియేషన్ ప్రతినిధులు జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చెరువుల్లో నిమజ్జన వ్యర్థాలు తొలగింపు

సఫిల్‌గూడ పాండ్ నుంచి వినాయక విగ్రహాలను తొలగిస్తున్న సిబ్బంది

మల్కాజిగిరి, సెప్టెంబర్ 18: మల్కాజిగిరి నియోజకవర్గంలోని సఫిల్‌గూడ మినీపాండ్‌లో 1472, బండ చెరువు పాండ్‌లో 530, అల్వాల్ కొత్త చెరువులోని పాండ్‌లో 6,812 వినయకులను భక్తులు నిమజ్జనం చేశారు. బుధవారం మూడు చెరువుల పాండ్‌ల నుంచి నిమజ్జన వ్యర్థాలను అధికారులు తొలగించారు. నిమజ్జనానికి సహకరించిన ప్రజలకు మల్కాజిగిరి, అల్వాల్ డీసీలు రాజు, శ్రీనివాస్ రెడ్డి, పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.

చురుకుగా బీజేపీ సభ్యత్వ నమోదు

కీసర, సెప్టెంబర్ 18: బీజేపీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తానని బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నల్ల వెంకట్‌రెడ్డి అనారు. మండల కేంద్రంలోని ప్రధానరోడ్డులోని పలు దుకాణాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎ. మల్లారెడ్డి, బి. ఆంజనేయులు, కె. ప్రశాంత్‌రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

కీసరలో ఓదుకాణంలో సభ్యత్వ నమోదు చేస్తున నాయకులు

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

మీడియా అకాడమీ చైర్మన్‌ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మీడియా అకాడమీ చైర్మ్ శ్రీనివాస్‌రెడ్డితో మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, సెప్టెంబర్ 18: జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నగరంలోని బూర్గుల రామకృష్ణారావు భవనంలోని మీడియా అకాడమీ ఛాంబర్‌లో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని ఎమ్మెల్యే కలిసి పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత వంటి సౌకర్యాలను కల్పించాలని కోరారు. అవసరమైతే సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తాను ముందుండి పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ పాల్గొన్నారు.

ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటాం

ఏఎస్‌రావునగర్ డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీలో సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన గణనాథుడి వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న కేటీఆర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శిరిషా సోమశేఖర్‌రెడ్డి

కాప్రా, సెప్టెంబర్ 18: ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు, ఏఎస్‌రావునగర్ డివిజన్ వాసులకు అండగా ఉంటామని,అభివృద్ధికి సహాయసహకారాలు అందిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. బుధవారం రాత్రి ఏఎస్‌రావునగర్ డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీలో బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటైన గణనాథుడి వద్ద ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్‌లు సింగిరెడ్డి శిరిషా సోమశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్రనాయకుడు సోమశేఖర్‌రెడ్డి, ఇతర కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఉప్పల్‌లో లక్ష్మారెడ్డిని 50వేల మెజార్టీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు మమ్మల్ని ప్రతిపక్షంగా ఉండాలని కోరకున్నారనీ, ఆ పాత్రను దిగ్విజయం పూర్తిచేస్తామని కేటీఆర్ అన్నారు. ప్రజల ఆశీస్సులతో ముమ్ముందు మళ్లీ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పిస్తే తప్పక మరింత మేలు చేస్తామన్నారు. నగర ప్రజల ఆదరణ చూస్తుంటే అది తప్పక నెరవేరుతుందని అనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జే.ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, జి.శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు బేతాల బాలరాజు, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యజ్ఞానికి ఆహ్వానం

ఉప్పల్, సెప్టెంబర్ 18 : ఉప్పల్ భగాయత్‌లో ఈనెల22న నిర్వహించే విశ్వకర్మ యజ్ఞానికి హాజరుకావాలని కోరుతూ మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిని బుధవారం పలువురు నేతలు కలిసి కోరారు. ఈ మేరకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, గిరిబాబు, మాజీ కార్పొరేటర్ పావనిరెడ్డి, లాల్‌కోట వెంకటచారి, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబుకు ఆహ్వానపత్రికను అందజేస్తున్న నేతలు

కాప్రా: డివిజన్ పరిధి గాంధీనగర్‌లో జైహనుమాన్ యూత్ అసోసియేషన్, జైశ్రీరామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో కార్పొరేటర్ స్వర్ణరాజు శివమణి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాలమ్మ, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎన్.మహేష్, భిక్షపతి,యూత్ అసోసియేషన్ ప్రతినిధులు జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్: చిలుకానగర్ డివిజన్ వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్, ఈ కార్యక్రమంలో నాయకులు కొండల్‌రెడ్డి,శేఖర్,జగన్,నారాయణరెడ్డి,రామాంజనేయులు,కాలనీల సభ్యులు సత్యనారాయణ,నర్సింహ్మచారి,ంద్ర, రమ్య,పద్మ,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

లైంగిక దాడికి పాల్పడిన యువకుడు రిమాండ్

పీర్జాదిగూడ, సెప్టెంబర్ 18: ఓ బాలికపై లైంగికదాడికి పాల్పడిన యువకుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించిన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కడప జిల్లాకు చెందిన కేశవ రెడ్డి (36) బోడుప్పల్‌లో నివాసం ఉంటున్నాడు. ఈ నెల 16వ తేదీన అదే ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలిక (15) తన ఇంటి సమీపంలో ఫ్రెండ్‌తో మాట్లాడుతుండగా సెల్‌ఫోన్‌లో ఫోటోలు, వీడియో తీశాడు. బాలికతో మీ కుటుంబసభ్యులకు చెప్పుతానని బ్లాక్‌మెయిల్ చేసి గదలోకి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడు. ఇంటికి వెళ్లిన బాలిక జరిగిన విషయం తన కుటుంబ సభ్యులకు తెలిపింది. దీంతో మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసిన పోలీసులు బుధవారం యుకుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు.

కత్తితో ఇరువురిపై దాడి ..ఒక పరిస్థితి విషమం

మేడ్చల్, సెప్టెంబరు 18: కత్తితో ఇరువురిపై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కిష్టాపూర్ లో జరిగింది. ఈ ఘటనలో ఒకరి మెడకు తీవ్ర గాయం కాగా మరొకరికి స్వల్పగాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం ... బీహార్‌కు చెందిన రంజిత్, సంతోషన్, పవన్, విజయేంద్ర ప్రసాద్ కిష్టాపూర్‌లో ఓ ఇంటిని అద్దెకు తీసుకొని, వ్యాపారం నిర్వహిస్తున్నారు. తరచుగా వారు బీహార్ నుంచి కిష్టాపూర్‌కు వస్తూ మేడ్చల్ ప్రాంతంలోని సీడ్ కంపెనీలో విత్తనాలు కొనుగోలు చేసి,వాటిని బీహార్‌కు తీసుకెళ్లి విక్రయిస్తుంటారు. బుధవారం తెల్లవారుజామున తమ వ్యాపార విషయాలపై చర్చించుకుంటుండగా గుర్తు తెలియని వ్యక్తి కత్తితో దాడి చేశారు. ఈ దాడిలో సంతోష్ మెడకు తీవ్ర గాయం కాగా, పవన్ కంటిపై గాయమైంది. సమాచారం అందుకున్న పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. సంతోష్ పరిస్థితి విషమంగా ఉండగా, పవన్ స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. దాడికి బాధ్యుడైన గుర్తు తెలియని వ్యక్తి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

సంతోష్ మెడకు గాయమైన దృశ్యం

మధురై మీనాక్షి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

మేడ్చల్: మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బుధవారం తమిళనాడులోని మధురై మీనాక్షి ఆలయాన్ని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు.

నేడు పంచాయతీ ఎన్నికలపై సమావేశం

మేడ్చల్, సెప్టెంబరు 18: గ్రామ పంచాయతీ ఎన్నికలపై గురువారం అన్ని రాజకీయ పార్టీలతో మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వసంత లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశం ఉదయం 11.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల అధ్యక్ష, కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

వైద్యం వికటించి యువకుడు మృతి

పీర్జాదిగూడ, సెప్టెంబర్ 18: వైద్యం వికటించి యువకుడు మృతి చెందిన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.మహబూబాబాద్‌కు చెందిన పంజాల అజయ్ (32) తన తండ్రి గత కొన్ని నెలల క్రితం మృతి చెందడంతో డిప్రెషన్‌లో ఉన్నాడు. దీంతో పీర్జాదిగూడలో ఉంటున్న తన చెల్లె ఇంటికి వచ్చి ఉన్నాడు. ఈనెల 15న బాత్‌రూంలో అజయ్ జారిపడి గాయపడడంతో కుటుంబసభ్యులు చికిత్స కోసం స్థానికంగా ఉన్న జేపీ దవాఖానకు తీసుకెళ్లి అడ్మిట్ చేశారు. వైద్యులు తలకు ఆపరేషన్ చేసి వైద్యం అందిస్తున్నామని బాగానే ఉన్నాడని చెప్పిన వైద్యులు బుధవారం ఉదయం మృతి చెందాడని బంధువులకు తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే మృతి చెందాడని ఆరోపిస్తూ బంధువులు దవాఖాన వద్ద బైఠాయించారు. దవాఖాన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు.

జవహర్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో చోరీ

జవహర్‌నగర్, సెప్టెంబర్ 18: జవహర్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చోరీ జరిగింది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి బాలాజీనగర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు, పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపిన వివరాల ప్రకారం... నాలుగు రోజులుగా పాఠశాలకు సెలవు దినం కావడంతో దొంగలు ఇదే అదునుగా భావించి పాఠశాలలోనిఆటవస్తువులు, సర్వీస్‌వైరు, మూడు కంప్యూటర్లు ఎత్తుకెళ్లారు. బుధవారం పాఠశాలకు వచ్చిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు పాఠశాల తాళం పగులగొట్టి కనిపించింది. దొంగలు పడ్డారని గమనించిన ప్రిన్సిపాల్ వెంటనే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. సుమారు లక్ష రూపాయల విలువ చేసే వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తామని చెప్పారు.

విద్యార్థి అదృశ్యం

అశీష్‌పాడ్యా(ఫైల్)

మల్కాజిగిరి, సెప్టెంబర్ 18: విద్యార్థి అదృశ్యమైన సంఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రా హుల్‌దేవ్ కథనం ప్రకారం... బొల్లారం బాలాజీ ఎన్‌క్లేవ్‌కు చెందిన అశీష్‌పాడ్యా (13),రిసాలా బజార్‌లోని ఓ ప్రైవేటు స్కూల్‌లో తొమ్మిదోతరగతి చదువుతున్నాడు. మంగళవారం ఉదయం ఇంటి నుంచి వినా యకులను చూడడానికి వెళుతున్నట్లు ఇంట్లో చెప్పి వెళ్లి రాత్రికి వరకు ఇంటికి తిరిగి రాలేదు. ఆయన కోసం కుటుంబ సభ్యులు వెతికినా ఆచూకీ దొరక లేదు. దీంతో తండ్రి పెంట్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

జవహర్‌నగర్, సెప్టెంబర్ 18: సర్కారు భూములకు ఫెన్సింగ్ వేసి కాపాడుతామని, అక్రమార్కులు కబ్జా చేయాలని చూస్తే కటకటాలే లెక్కిస్తారని కాప్రా తహసీల్దార్ సుచరిత హెచ్చరించారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తహసీల్దార్ సుచరిత ఆదేశాల మేరకు బుధవారం నేల మట్టం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో అక్రమ లేఅవుట్లు వేస్తూ పేద ప్రజలకు ప్లాట్లుగా చేసి అమ్ముతూ సర్కారు భూములకు కాజేస్తున్న వారిని పదిలిపెట్టబోమని అన్నారు. కబ్జాదారుల చెర నుంచి భూములను కాపాడి... ప్రజా అవసరాలకు వినియోగమయ్యేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఇప్పటికే కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

మియాపూర్, సెప్టెంబర్ 18 : ఆల్విన్ కాలనీ డివిజన్ జయనగర్‌లో రూ.16లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. యూజీడీ పూర్తయిన చోట్ల యుద్ధ ప్రాతిపదికన సీసీ రోడ్డు నిర్మాణాలను చేపడుతున్నామని కార్పొరేటర్ పేర్కొన్నారు. ప్రజలకు అసౌకర్యం కలుగకుండా నిర్మించాలని సూచించారు.